RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

4 డిసెంబర్ 2022

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :275

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నేను పరాయిదాన్నయితే కేటీఆర్ భార్య కూడా పరాయి వ్యక్తే అవుతుంది



వివరాలు 2లో..

- మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన షర్మిల
- టీఆర్ఎస్ నేతలు తాలిబన్లలా మాట్లాడుతున్నారని విమర్శలు
- మంత్రులు సచ్ఛీలత నిరూపించుకోవాలని వెల్లడి
- తాను తెలంగాణ బిడ్డనే అని పునరుద్ఘాటన



## లైంగిక దాడులకు పాల్పడితే ఉద్యోగాలు ఇవ్వొద్దు

- ప్రభుత్వ పథకాలకు వాళ్లను అనర్హుల్ని చేయాలి
- వారి జాబితాను రూపొందించి, వెబ్‌సైట్లో పెట్టండి
- సైబర్‌క్రైం టోల్‌ఫ్రీ నంబర్ 1930ని ప్రమోట్ చేయాలి
- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో మంత్రి కేటీఆర్
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సేఫ్టీ ప్రారంభం

హైదరాబాద్(శుభ తెలంగాణ): మహిళలపై లైంగిక దాడులకు పాల్పడే వారి వివరాల జాబి తాను ప్రత్యేక వెబ్‌సైట్లో పొందుపర్చా లని ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పోలీసుశాఖను కోరారు. ఈ జాబితాల్లో నమోదైన దోషులకు ఎక్కడా ఉద్యోగావకాశాలు రాకుండా, ప్రభుత్వ పథకాలు వర్తించకుండా చేయాలని కోరారు. ప్రముఖ ఎన్జీవో సునీతాకృష్ణన్ నుంచి ఈ సలహా వచ్చిందని, హోంమంత్రి, డీజీపీ, పోలీసు అధికారులు దీన్ని సాధ్యమైనం త త్వరగా అమలుచేయాలని విజ్ఞప్తిచే శారు. శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ స్టేట్ పోలీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సేఫ్టీ'ని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. విశ్రాంత డీఆర్‌డీవో నిపుణులు రామ్‌గణేశ్ స్థాపించిన 'సైబర్-ఐ' స్టార్టప్ ద్వారా సైబర్ నేరాలను అరికట్టేందుకు రూపొందించిన 'క్రైమ్ ఆపరేటింగ్ సిస్టమ్'(క్రైమ్ ఓఎస్),

-మిగతా 2లో



## వారంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు

- 9 జిల్లాల్లో అమలుకు ఏర్పాట్లు
- 3 నుంచి 83కు పెరిగిన డయాలసిస్ సెంటర్లు
- ధరణితో విప్లవాత్మక మార్పు
- రాష్ట్రంలో తాజాగా 50 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ
- బీజేపీ రాష్ట్రాల్లో పెను సంక్షోభం
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

-మిగతా 2లో

హైదరాబాద్(శుభ తెలంగాణ): వారం రోజుల్లో రాష్ట్రం లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీకి చర్యలు చేపట్టినట్టు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అత్యధికంగా ఎనీమియా ప్ర భావం ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూ డెం, జయశంకర్ భూపాలపల్లి, జోగుళాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లా ల్లో న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. మొత్తం 1.24 లక్షల మంది వీటికోసం నమోదైనట్టు చెప్పారు. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్‌ను పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం దీని లక్ష్యమని తెలిపారు. శనివారం కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో హరీశ్‌రావు పర్యటించారు. పిట్లంలో రూ.10.70 కోట్లతో 30 పడకల దవాఖాన భవన



## నేడు పాలమూరుకు సీఎం కేసీఆర్

- సమీకృత కలెక్టరేట్, టీఆర్ఎస్ భవన్ ప్రారంభం
- ఎంవీఎస్ కళాశాల మైదానంలో బహిరంగ సభ

హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమం త్రి కేసీఆర్ ఆదివారం పాలమూరు పర్యట న కు రాను న్నారు. ఆయన రోడ్డు మార్గంలో మహబూ బ్‌నగర్‌కు భారీ కాన్వాయ్‌తో చేరు కోనున్నా రు. ముందుగా మహబూబ్ నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో

-మిగతా 2లో

## ఎఫ్ఐఆర్, ఫిర్యాదు పత్రాలు ఇవ్వండి

ఆ తర్వాతే వివరణ తేదీని ఖరారు చేద్దాం

సీబీఐ అధికారులకు ఎమ్మెల్సీ కవిత లేఖ



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ మంత్రి మనీశ్ సిసోడి యాకు సంబంధించిన కేసులో సీబీఐ ఇచ్చిన క్లారిఫికేషన్ నోటీసులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతిస్పందించారు. ఎఫ్ఐఆర్ కాపీని, ఫిర్యా దు ప్రతులను తనకు అందించాలని ఆమె సీబీఐని కోరారు. ఈ మేరకు సీబీఐ డీఎస్పీ అలోక్‌కుమార్ సాహీకి కవిత శనివారం లేఖ రాశారు. డాక్యుమెంట్లు అందిన తర్వాతే విచారణ తేదీని ఖరారు చేయవచ్చని లేఖలో పేర్కొన్నారు. ఈ కేసుకు

-మిగతా 2లో

## న్యాయస్థానాలను తప్పుపట్టే స్థాయికి దిగజారుతారేమో

హైదరాబాద్(శుభ తెలంగాణ): : సీబీఐని రాష్ట్రానికి రానివ్వమనే స్థాయికి తెలంగాణ ప్రభుత్వం వచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్? విమర్శించారు. అవినీతి బయటకు రాకుండా కేసీఆర్ సర్కారు రాచరిక పాలన చేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని స్కీములు స్కామ్ లా మారుతున్నాయని మండిపడ్డారు. "ముఖ్యమంత్రి కూతురు అయినా చట్టానికి అతీతం కాదు. చట్టానికి ఎవరూ చుట్టాలు కాదు. చట్టం

-మిగతా 2లో



## ప్రభుత్వ జాగలో మల్లారెడ్డి ఆస్పత్రి నిర్మించుకున్నడు

హైదరాబాద్(శుభ తెలంగాణ): టీఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ చీఫ్, మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచే టీఆర్ఎస్ పతన ఘట్టాన్ని ప్రారంభించానని ఆయన పేర్కొన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం రేవంత్ రెడ్డి

-మిగతా 2లో



## నేనో ఫెయిల్యూర్ పాలిటీషియన్

శిల్పకళావేదికలో సీఏ విద్యార్థుల అంతర్జాతీయ సదస్సు... హాజరైన పవన్ కల్యాణ్

- 'ఫేసింగ్ ద ఫ్యూచర్' అంశంపై పవన్ ప్రసంగం
- తాను విఫల రాజకీయ నేతను అని వెల్లడి
- ఓడిపోయానని చెప్పేందుకు మొహమాటపడనని వివరణ
- పరాజయంలోనే జయం ఉందని స్పష్టీకరణ

-మిగతా 2లో



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాదులోని శిల్పకళావేదికలో సీఏ విద్యార్థుల అంతర్జాతీయ సదస్సుకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఇప్పటిదాకా తాను రాజకీయాల్లో విఫలమైన నాయకుడి కిందే లెక్క అని వెల్లడించారు. ఓడిపోయానని చెప్పేందుకు ఎంతమాత్రం మొహమాటపడబోనని స్పష్టం చేశారు. తన పరాజయాల గురించి ధైర్యంగా మాట్లాడగలనని అన్నారు. పరాజయంలోనే జయం ఉందన్న విషయం మర్చిపోరాదని తెలిపారు.



## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ముగ్గురు సీఎంల పాత్ర ఉంది

- స్కామ్ లో తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ సీఎంల పాత్ర ఉందన్న తరుణ్ చుగ్
- ఈ కేసులో లోతైన దర్యాప్తు జరగాలని వ్యాఖ్య
- చట్టం ముందు అందరూ సమానమేనన్న తరుణ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ స్కామ్ దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. తెలంగాణ, ఏపీల్లో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఈ కేసుకు సంబంధించి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు కూడా సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 6న ఆమె సీబీఐ విచారణకు హాజరుకానున్నారు. మరోవైపు తెలంగాణ బీజేపీ ఇన్చార్జీ తరుణ్ చుగ్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కుంభకోణంలో పంజాబ్, తెలంగాణ, ఢిల్లీ ముఖ్యమంత్రుల

-మిగతా 2లో

## సింగరేణి మెడపై.. మోదీ 'ప్రైవేట్' కత్తి

హైదరాబాద్(శుభ తెలంగాణ): సింగరేణి నల్ల బంగారం.. తెలంగాణ కొంగు బంగారం. సింగరేణి విషయంలో కేంద్రం అనుకున్నదే చేసింది. 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిని బొంద పెట్టే కుట్రలకు మోదీ తెగబడ్డాడు. నరేంద్రమోదీ అంటేనే నమ్మించి మోసం చేయడం అని, బీజేపీ అంటే బడా జూటా కోర్ పార్టీ అని శుక్రవారం (డిసెంబర్ 2న)

-మిగతా 2లో



## ఆంధ్రాలో ఓటు.. తెలంగాణలో రాజకీయమా?

- షర్మిల పాదయాత్ర కేంద్రం ఆడిస్తున్న డ్రామా
- ప్రాజెక్టులపై కేంద్రం ఆంక్షలను సమర్థిస్తారా?
- షర్మిలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ బహిరంగ లేఖ

-మిగతా 2లో

హైదరాబాద్(శుభ తెలంగాణ): 'ఆంధ్రప్రదేశ్‌లోని పులివెందులలో ఓటు వేసి తెలంగాణలో రాజకీయం చేస్తున్నావు.. ఆంధ్రాలో ఓటు వేసి తెలంగాణలో ప్రశ్నిస్తున్నా వా?' అంటూ వైఎస్ షర్మిలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. శనివారం



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
4 డిసెంబర్ 2022
www.subhatelangana.in



# నేనో ఫెయిల్యూర్ పొలిటీషియన్

-మొదటి పేజి తరువాయి

గెలుపును సగం పునాది వేసేది ఓటమేనని అభిప్రాయపడ్డారు. 'పేరు, డబ్బు ఉన్నవారంతా మహానుభావులు అనుకోవద్దు.. ఎవరినీ గుడ్డిగా నమ్మవద్దు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఏది ఒప్పు, ఏది తప్పు అని నిర్ణయించుకోవాలని, వ్యక్తిగత విజయమే దేశానికి పెట్టుబడి అని పిలుపునిచ్చారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఫేసింగ్ ద ఫ్యూచర్' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ముగ్గురు సీఎంల పాత్ర ఉంది

-మొదటి పేజి తరువాయి

పాత్ర ఉందని చెప్పారు. ఢిల్లీ మద్యం పాలసీపై లోతైన దర్యాప్తు జరగాలని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని... ఉన్నత కుటుంబంలో పుట్టినంత మాత్రాన వారు చట్టానికి అతీతులు కారని అన్నారు. కుటుంబ పాలనలో అవినీతికి ఇది నిదర్శనమని చెప్పారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఫోన్లను ధ్వంసం చేశారని అన్నారు.

# న్యాయస్థానాలను తప్పుపట్టే స్థాయికి దిగజారుతారేమో

-మొదటి పేజి తరువాయి

తన పని తాను చేసుకుంటూపోతుంది. చట్టం ముందు, రాజ్యాంగం ముందు అందరూ సమానమే. కేంద్ర దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసుకుంటున్నాయి. మీరు ఏ తప్పు చేయకపోతే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. రేపు మీరు న్యాయస్థానాలను కూడా తప్పుపట్టే స్థాయికి దిగజారుతారేమో అనిపిస్తోంది" అని ఎంపీ లక్ష్మణ్? వ్యాఖ్యానించారు. తెలంగాణను కేసీఆర్? కుటుంబం ఎలా దోచుకుంటుందో మేధావులు ఒకసారి ఆలోచించాలన్నారు. "ఎస్సీ, ఎస్టీల నుండి అసైన్డ్ భూములను లాక్కున్నరు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు అన్ని అన్యాక్రాంతం అవుతున్నాయి. భూముల ధరలు పెంచి పేద ప్రజలకు భూమి అందుబాటులో లేకుండా చేస్తున్నారు"అని లక్ష్మణ్? ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లైంగిక దాడులకు పాల్పడితే ఉద్యోగాలు ఇవ్వొద్దు

-మొదటి పేజి తరువాయి

సైబర్ నేరాల దర్యాప్తు, నియంత్రణకు సంబంధించి రూపొందించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొటోకాల్స్ (ఎస్‌వోపీ) వెబ్‌సైట్‌నూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మహిళల భద్రతలో డ్రోన్ టెక్నాలజీని వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. 'ఫోన్లో బటన్ నొక్కితే, దగ్గరలోని పోలీస్‌స్టేషన్ నుంచి డ్రోన్ బాధిత మహిళ లొకేషన్ గుర్తించి క్షణాల్లో అక్కడికి వచ్చి అక్కడి పరిణామాలను రికార్డు చేస్తుంది. సైరన్ మోగించడంతో నిందితులు ఘోరానికి పాల్పడకుండా నిలువరించే వీలుంటుంది' అని వివరించారు.

**సైబర్ నేరాలపై అవగాహన పెరగాలి**

దేశ జనాభా 140 కోట్ల కన్నా ఫోన్లే అధికంగా ఉన్నాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. సైబర్‌క్రైం టోల్‌ఫ్రీ నంబరు 1930పై ప్రజల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. సైబర్‌క్రైం రాజకీయాల్లోనూ చొరబడి ఓటర్లను ప్రభావితం చేస్తున్నదని చెప్పారు. వ్యవస్థల బలోపేతంతోనే ఉత్తమ ఫలితాలు వస్తాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, ఎమ్మెల్సీ ప్రవీణ్‌కుమార్, సయెంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డీవీఆర్ మోహన్‌రెడ్డి, మైక్రోసాఫ్ట్ డైరెక్టర్ అభిషేక్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేను పరాయిదాన్నయితే కేటీఆర్ భార్య కూడా పరాయి వ్యక్తే అవుతుంది

**హైదరాబాద్ :** ఇటీవల వరంగల్ జిల్లాలో తన వాహనం పై టీఆర్ఎస్ శ్రేణుల దాడి, హైదరాబా దులో చోటుచేసుకున్న పరిణామాలపై వైఎ స్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల స్పందిం చారు. ఓ మీడియా సంస్థ ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ, తప్పు చేసిన ఎవరినీ వదలకూడదన్నది తమ సిద్ధాంతమని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ నేతలు తాలిబన్లలా మాట్లాడుతున్నారని, అందుకే ఆ పార్టీని తాలిబన్ల రాష్ట్ర సమితి అన్నానని వివరణ ఇచ్చారు. అవినీతి జరిగిన ప్రతిచోట తాము మాట్లాడుతున్నామని షర్మిల వెల్లడించారు. మంత్రులపై అవినీతి ఆరోపణలు వస్తే నిజాయతీని నిరూపించు కోవాలని అన్నారు. నిజాయతీగా సమస్యలపై పోరాడుతున్నందునే వైఎస్సార్టీపీ ఈస్థాయికి చేరిందని తెలిపారు. అంతేతప్ప వైఎస్సార్టీపీని హైలైట్ చేసేందుకే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశానన్నది అవాస్తవం అని షర్మిల స్పష్టం చేశారు. నా ఆరోపణలపై రెచ్చిపొమ్మని టీఆర్ఎస్ నేతలకు నేను చెప్పానా? అంటూ ప్రశ్నించారు.

తన పాదయాత్ర 2,500 కిమీ పూర్తయినప్పటి నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు. రెండు రోజుల్లోనే పార్టీ హైలైట్ అయిందన్న వాదనల్లో పస లేదని, పార్టీ ఈస్థాయికి చేరడం వెనుక నెలల తరబడి కష్టం ఉందన్నారు. త్వరలోనే సీఎం అవుతానన్న నమ్మకం ఉందని అన్నారు. తనను పరాయి వ్యక్తి అంటున్నారని, తాను పరాయి వ్యక్తి అయితే కేటీఆర్ భార్య కూడా పరాయిదే అవుతుందని, ఆమె కూడా ఆంధ్రా వ్యక్తే అంటున్నారు కదా అని షర్మిల వివరించారు. వీళ్లు ఎంతో గొప్ప తెలంగాణ వాదులైతే ఆమెను కూడా వెళ్లగొట్టాలి కదా... వీళ్లకో న్యాయం, మాకో న్యాయమా అని నిలదీశారు. నేను ఇక్కడే పెరిగాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే పెళ్లి చేసుకున్నాను, ఇక్కడే బిడ్డలను కన్నాను అని ఎన్నోసార్లు చెప్పానని వెల్లడించారు.

తన వెనుక బీజేపీ ఉందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజంలేదని స్పష్టం చేశారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ అని విమర్శించారు. వైఎస్సార్టీపీని స్థాపించింది మరే ఇతర పార్టీకో చాకిరీ చేయడానికి కాదని పేర్కొన్నారు.

# వారంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు

-మొదటి పేజి తరువాయి

నిర్మాణ పనులకు శంకుస్థాపన, బిచ్కుందలో దయాలసిస్ సెంటర్‌ను, కొత్తగా ఏర్పాటైన డోంగ్లి మండలాన్ని ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బిడ్డ కడుపులో పడ్డప్పుడు న్యూట్రిషన్ కిట్, ప్రసవం అయిన తర్వాత కేసీఆర్ కిట్ అందేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. స్వరాష్ట్రంలో దయాలసిస్ కేంద్రాల సంఖ్యను 3 నుంచి 83కు పెంచామని చెప్పారు. ఆ సంఖ్యను 102 కు పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ ద్వారా సింగిల్ యూజ్డ్ ఫిల్టర్‌ను ఉపయోగించి దయాలసిస్ చేస్తున్నామని చెప్పారు. ఏటా 150 వరకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసి మందులను ఉచితంగా జీవితకాలం అందిస్తున్నామని.. ఇందుకోసం ఏటా రూ.100 కోట్ల చొప్పున ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. దయాలసిస్ సెషన్స్ వారం రోజుల్లోనే 50 లక్షలకు చేరబోతున్నాయని.. దేశంలోనే ఇది ఒక గొప్ప విషయమన్నారు.

**ధరణితో విప్లవాత్మకమైన మార్పు**

కొంతమంది అవగాహన లేక ధరణి గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధరణి ద్వారా అవినీతి తగ్గి పారదర్శకత పెరిగిందని చెప్పారు. గతంలో గిర్దావర్, తాసిల్దార్, వీఆర్వోకో కోపం వస్తే రికార్డుల్లో వివరాలు తారుమారు అయ్యేవని.. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ధరణి ఒక విప్లవాత్మకమైన మార్పుగా అభివర్ణించా రు. రాష్ట్రంలో మిగిలిపోయిన భూసమస్యలను త్వరలోనే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించబోతున్నామని తెలిపారు.

**ఓర్వలేక ఆర్థిక ఆంక్షలు**

టీఆర్ఎస్ సర్కార్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై ఆర్థిక ఆంక్షలు పెట్టిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇక్కడ ఉన్న ఉచిత కరెంట్, రైతుబంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పథకాలు.. మహారాష్ట్రలో ఎం దుకు లేవు? అని బండి సంజయ్‌ని ప్రశ్నించా రు. మహారాష్ట్రలో రైతులు తమ పంటలు కొనాలని పాదయాత్ర చేస్తున్నారని గుర్తుచేశా రు. నిరుడు, ఈ ఏడాది మొత్తం కలిపి రూ.12 వేల కోట్లను కేంద్రం ఆపిందన్నారు. ఎఫ్ఆర్‌బీఎంలో రూ.15 వేల కోట్లు నిలిపేశారన్నారు. అయినా యావత్ దేశానికే తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. కేంద్రం ఆర్థికంగా ఇ బ్బందులు పెడుతున్నా.. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగుతున్నాయని స్పష్టంచేశారు. 16 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రం.. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పిందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభు త్వం ఇప్పటికే లక్షా 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 50 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నడుస్తుందని తెలిపారు.

**కేంద్రం శ్వేతపత్రం విడుదల చేయాలి**

ఉద్యోగ నియామకాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన నిజాంపేట తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో బీజేపీ ఘోరంగా విఫలమైందని అన్నా రు. ఏటా రెండు కోట్ల చొప్పున ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని బీజేపీ విస్మరించిందని ఆరోపించారు.

# ప్రభుత్వ జాగలో మల్లారెడ్డి ఆస్పత్రి నిర్మించుకున్నడు

-మొదటి పేజి తరువాయి

మాట్లాడారు.రాష్ట్రంలో తెరాస నాయకులు కోట్ల రూపాయలను దోచుకుంటూ మాయమాటలతో ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గతంలో జవహర్ నగర్ కు వచ్చి ఇక్కడి సమస్యలు పరిష్కరిస్తానని మాయమాటలు చెప్పి వెళ్లారని రేవంత్? గుర్తు చేశారు. ఇప్పటివరకు ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. జవహర్ నగర్ లో వృథాగా మిగిలిన రాజీవ్ స్వగృహ భవన సముదాలను గాలికొదిలేశారని, జీవో 58, 59లతో ఇప్పటి వరకు ఒక్క పేదోడి ఇంటిని కూడా క్రమబద్ధీకరించలేదని చెప్పారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికొదిలేశారని.. ప్రభుత్వ భూముల కబ్జాలతో అక్రమ సంపాదనకు టీఆర్ఎస్? నేతలు తెగబడ్డారని విమర్శించారు. జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూమిలో మల్లారెడ్డి సొంత ఆసుపత్రిని నిర్మించుకొని వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. పదుల సంఖ్యలో కళాశాలలు నడిపిస్తున్న మల్లారెడ్డి గతంలో ఎంపీగా, ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డుతో పరిసర ప్రాంత చెరువులు, భూగర్భజలాలు కలుషితమైనా శాశ్వత పరిష్కారాన్ని చూపలేదన్నారు. ఈసందర్భంగా జవహర్ నగర్? కు చెందిన సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్?, జిల్లా నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోగుల సరిత, జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలమూరుకు సీఎం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని, పాలకొండ వద్ద నిర్మించిన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సాయంత్రం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ శనివారం పర్యవేక్షించారు.

# ఆంధ్రాలో ఓటు.. తెలంగాణలో రాజకీయమా?

-మొదటి పేజి తరువాయి

హనుమకొండలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులపై కేంద్రం, ఏపీ ప్రభుత్వం సృష్టిస్తున్న అడ్డంకులపై సమాధానం చెప్పాలని షర్మిలకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ వచ్చిన తొమ్మిదేండ్ల తర్వాత షర్మిలకు తెలంగాణ బిడ్డ అనే విషయం గుర్తుకొచ్చిందా అని ఎద్దేవా చేశారు.

తెలంగాణలో షర్మిల పాదయాత్ర కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఆడిస్తున్న డ్రామా అని ఆరోపించారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన పరిమితుల మేరకు పాదయాత్ర చేసుకోవచ్చని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరుతో పెట్టిన పార్టీతో తెలంగాణలో రాజకీయం చేస్తే ఆత్మాభిమానం కలిగిన తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేరని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నదని చెప్పారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌పై, ఉద్యమకారులపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాగా, పోలవరం ముంపు పేరుతో ఏడు మండలాలు తీసుకోవడంతో పాటు సీలేరు జల విద్యుత్తు కేంద్రం విషయంలో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఏకమై తెలంగాణను చేసిన మోసంపై ఏమంటారో చెప్పాలని పేర్కొన్నారు. 'తెలంగాణ రైతుల కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి మంత్రి ఆంక్షలు విధించారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాసిన లేఖకు స్పందిస్తూ ఆంక్షలు విధించాలని మీకు మద్దతు ఇస్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కూడా లేఖ రాశారు. దొంగాట ఆడుతున్న ఈ ఇద్దరి లేఖలు, తెలంగాణకు వారు చేస్తున్న అన్యాయంపై స్పందించాలి' అని షర్మిలకు రాసిన లేఖలో డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్రం బ్లాక్‌మెయిల్ చేస్తే ఏపీ సీఎం తలొగ్గి అక్కడ మోటర్లకు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తున్నారా? సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు.

# ఎఫ్ఐఆర్, ఫిర్యాదు పత్రాలు ఇవ్వండి

-మొదటి పేజి తరువాయి

సంబంధించి, క్లారిఫికేషన్ తీసుకునేందుకు సీబీఐ శు క్రవారం సీఆర్‌పీసీ సెక్షన్ 160 కింద క్లారిఫికేషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసానికి వచ్చి వివరణ తీసుకుంటామని సీబీఐ డీఎస్పీ అలోక్‌కుమార్ సాహీ ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్సీ కవిత సీబీఐ అధికారి అలోక్ కుమార్ సాహీకి లేఖ రాశారు. ఈ ఏడాది జూలై 22న కేంద్ర హోంశాఖకు ప్రవీణ్‌రాయ్ చేసిన ఫిర్యాదు కాపీ, సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని లేఖలో ఆమె కోరారు. వీలైనంత త్వరగా ఆ పత్రాలను తనకు అందించాలని, డాక్యుమెంట్లు అందిన తర్వాతే క్లారిఫికేషన్ నోటీసులకు సంబంధించి కలిసే తేదీని నిర్ణయిద్దామని ఆ లేఖలో కవిత స్పష్టంచేశారు.

# సింగరేణి మెడపై..మోదీ 'ప్రైవేట్' కత్తి

-మొదటి పేజి తరువాయి

బెంగళూరులో జరిగిన ఇన్వెస్టర్ల భేటీ నిరూపించింది. సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాకులను వేలం వేసి తెలంగాణపై తనకు ఎంత అక్కసు ఉన్నదో మోదీ విస్పష్టం చేశారు. ఇటీవల నవంబర్ 12వ తేదీన ప్రధాని మోదీ రామగుండం పర్యటన సందర్భంగా సింగరేణిని ప్రైవేటీకరించబోమని చిలుక పలుకులు పలికిండు. తన హావభావాలతో సింగరేణిని ప్రైవేటీకరణ చేయమని ప్రకటించిండు. 'సింగరేణిలో 51 శాతం వాటా తెలంగాణది.. కేంద్రానికి కేవలం 49 శాతమే.. సింగరేణిని ప్రైవేట్‌పరం చేసే ఆలోచనే మాకు లేదు' అని మోదీ సింగరేణి గడ్డ మీద చెప్పి నెల రోజులు కూడా గడవక ముందే సింగరేణి మనుగడే ప్రశ్నార్థకం చేసే చర్యకు బెంగుళూరు వేదికగా వేలానికి పెట్టారు. మోదీ బహురూపులతనానికి ఇంతకన్నా సాక్ష్యం ఇంకేం ఉంటుంది. సింగరేణి సంస్థ మనుగడే బొగ్గు తవ్వకంపై ఆధారపడి ఉన్నదని అందరికీ తెలుసు. నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పైన, తెలంగాణ ప్రజలపైన మొదటి నుండి విషం వెళ్లగకుతూనే ఉన్నది. లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థను దెబ్బకొట్టి తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టాలనే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు నిర్ణయాన్ని ముందే పసిగట్టిన గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు డిసెంబర్ 7, 2021వ తేదీన సుమారు 450 మిలియన్ టన్నులకు పైగా బొగ్గు నిల్వలు ఉన్న కళ్యాణిఖని, కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి బ్లాక్‌లను తమకే కేటాయించాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు.

సంపద సృష్టించడం చేతకాక రూ.6 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులు అమ్మకానికి పెట్టిన అజ్ఞానపు మోదీ ప్రభుత్వం.. నిస్సిగ్గుగా సింగరేణి బ్లాకులను వేలానికి పెట్టింది. సింగరేణి సంస్థ అభివృద్ధి చెందాలంటే కొత్త బొగ్గుబ్లాక్‌లను కేంద్రం కేటాయించాలి. కానీ, లాభాల్లో ఉన్న సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులను కేటాయించకపోగా, సంస్థకు చెందిన నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం ద్వారా సంస్థ ఉత్పత్తిపైన కేంద్రం పెనుభారాన్ని మోపేందుకు సిద్ధపడింది. ఇటువంటి పరిస్థితుల్లో బొగ్గు ఉత్పత్తి లేని సింగరేణి సంస్థ ఎలా బతుకుతుంది? తెలంగాణ ప్రజలపై మోదీది మొదటి నుంచి సవతి తల్లి ప్రేమే. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌కు ఒక నీతి.. తెలంగాణకు మరోరీతిగా కేంద్రం వ్యవహరిస్తున్నది. గుజరాత్ లిగ్నైట్ గనులను ఎలాంటి వేలం లేకుండా ఆ రాష్ట్రానికి అప్పగించారు. అదే తెలంగాణకు మాత్రం మోదీ మొండి చెయ్యి ఇస్తున్నడు. విశాఖ ఉకు పరిశ్రమ లాగానే సింగరేణి సంస్థను నష్టాల బాట పట్టించి తద్వారా సింగరేణిని నామరూపాలు లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పిలుపు మేరకు సింగరేణి 11వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర సమితి, దాని అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు దీక్షలు, పోరాటాలు, సమ్మెలు చేసినా కేంద్రం కార్మికుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదు. సింగరేణి కార్మికుల ఆర్తిని, ఆవేదనను, ఆందోళనను బీజేపీ అర్థం చేసుకోలేదు. మోదీ తానా అంటే తందానా అనే బీజేపీ లోకల్ బ్యాచ్‌కు మొరుగుడు తప్ప రాష్ట్రానికి మేలు చేయాలనే ఆలోచన, అవగాహన లేకపోవడం శోచనీయం. వీరి వైఖరి సింగరేణి మనుగడను, కార్మికుల హక్కులను ప్రశ్నార్థకం చేస్తున్నది.

కేంద్రప్రభుత్వం మొదటి నుండి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నది. భూగర్భంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న అండర్ గ్రౌండ్ కార్మికుల అలవెన్స్ 12 శాతం మీద సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తే అందులో రూ.10వేలకు మాత్రమే ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వటం అంత్యంత దారుణం. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్నును మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన విషయం సింగరేణి కార్మికులకు తెలుసు. దీనిపై కేంద్రం ఇప్పటి వరకు స్పందించలేదు సరికదా. జూలై 1, 2021 నుంచి ఇప్పటి వరకు 16 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వేజ్ బోర్డు ఇవ్వక కార్మికులను ఇబ్బంది పాలు చేస్తున్నది. తెల్లారి లేస్తే మైకుల్లో గొంతులు చించుకునే ఏ ఒక బీజేపీ నాయకుడు దీనిపై స్పందించడు. వేజ్ బోర్డు అంశంపై ఇప్పటి వరకు ఆరుసార్లు చర్చలు జరిపినా, కమిటీలు వేసినా, నామమాత్రపు మీటింగ్‌లు పెట్టి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నది మోదీ సర్కార్. అలాగే కేంద్రప్రభుత్వ ఉద్యోగాల బేసిక్ డీఏ పైన 50 శాతం పెన్షన్ ఇస్తుంటే సింగరేణి కార్మికులకు మాత్రం 25 శాతం ఇస్తున్నది. కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ఒక న్యాయం.. సింగరేణి కార్మికులకు మరో న్యాయమా?

అన్ని రంగాల్లో వెలుగు జిలుగుల ప్రయాణంతో దూసుకుపోతున్న తెలంగాణను శాశ్వత చీకటిలోకి నెట్టటానికి మోదీ కన్ను ముందుగా సింగరేణిపై పడింది. సింగరేణిలో ఇప్పటికే కోయగూడెం ప్రైవేట్‌పరం అయింది. కల్యాణిఖని, సత్తుపల్లి, శ్రావణ్‌పల్లితోపాటు కొత్తగా పెనగడపను మోదీ సర్కార్ ఆక్షన్‌కు పెట్టింది. ఇలా దశల వారీగా సింగరేణిని ప్రైవేట్‌పరం చేయటంలో తెలంగాణపై మోదీకి దీర్ఘకాలిక వ్యూహం ఉన్నదన్నది పచ్చి నిజం. మోదీ సింగరేణినే ఎందుకు ఎంచుకున్నారు? అనే కోణాన్ని అర్థం చేసుకుంటే కానీ అసలు విషయం బోధపడదు. ఇంతకీ ఏమిటా కుట్ర? తెలంగాణ అభివృద్ధికి వెన్నెముకగా మారిన సింగరేణిని దెబ్బతీసి, సింగరేణి కార్మికుల పొట్టగొట్టి ఇటు సింగరేణిని, తద్వారా రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు తీరని అన్యాయం చేయాలి అన్నదే మోదీ ఎత్తుగడ.

# ఏ.ఎస్.రావు నగర్ మలబార్ గోల్డ్ షోరూంలో ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు డైమండ్ షో....

**(కాప్రా/శుభ తెలంగాణ)** కాప్రా సర్కిల్ పరిధి ఏ.ఎస్.రావు నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో శనివారం "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన అమూల్యమైన సంస్థ అని నిర్వాహకులు, స్టోర్ హెడ్ పి.కే.శిహాబ్ తెలిపారు.ఈ డైమండ్ షోకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ కు పలువురు ప్రముఖ మోడల్స్ హాజరై ఘనంగా ప్రారంభించారు. వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో మైన్ డైమండ్ షోను ప్రారంభించారు.ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని ప్రదర్శించాలని షిహాబ్ తెలిపారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఏ.ఎస్.రావు నగర్ షోరూంలో డిసెంబర్ 3వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ 2022 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ షిహాబ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ పి.కే.షిహాబ్, సేల్స్ మేనేజర్లు



గౌతమ్, భాస్కర్, మార్కెటింగ్ ఇంచార్జి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాజ్పూర్ ఇందిరమ్మ సాగర్ లో చేపల పెంపకం

**ఎల్బీనగర్ :** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో గల ఇందిరమ్మ సాగర్ చెరువులో చేప పిల్లలను వదలడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, అనాజ్పూర్ గ్రామ సర్పంచ్ కావలి రంగయ్య ముదిరాజ్, ఎంపిటిసి లావణ్య యాదగిరి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కావలి శ్రీశైలం ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మండలి నరసింహ ముదిరాజ్, వార్డ్ నెంబర్ జింక నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



**(శుభ తెలంగాణ) ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ బృందం అలాగే టీ ఎస్ ఎస్ ఓ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే.**

## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన

- జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్
- కమటం రాధమ్మ వేంకటయ్య



అమనగల్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వేంకటయ్య ని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్ గా నియమించినందున శనివారం నాడు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని సన్మానిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరక్టర్ నియమితులైన రాధమ్మవేంకటయ్య ని పూలమాల, శాలువాలతో సత్కరించి అభినందించారు... తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి, జిల్లా, మండల ప్రజా ప్రతినిదులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమనగల్ మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, బన్సీలాల్, టీఆరెఎస్ నాయకులు దుద్దు ఆంజనేయులు యాదవ్, రూపం వెంకట్ రెడ్డి, అనంత రాములు, నరేందర్ నాయక్, యాదగిరి, బాలకిష్టి, రవి, జైపాల్,శ్రీను, శ్రీకాంత్, శివ, శ్రవణ్ పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు శ్రీకాంత్ చారి 13వ వర్ధంతి సందర్భంగా అనాధలకు దుప్పట్లు పంపిణీ

### టిఆర్ఎస్ నాయకులు రాంబాబు , సాజిద్ ఖాన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిరాశ్రయుల అయినా అనాధలకు పేదలకు తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు శనగాని రాంబాబు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు అమరులైన శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద శంకర్ విలాస్ ఎస్వి డిగ్రీ కళాశాల, దేవాలయాల వద్ద అనాధలకు ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతున్నందున నిరాశ్రయులు వణుకుతుండడంతో చెల్లించి పోయిన రాంబాబు 20 మంది అనాధలకు. దుప్పట్ల పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు అనాధలను, నిరాశలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయంతో ఆదుకోవాలని హయత్ నగర్ స్వర్ణకార సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో స్వర్ణకారుల ఆత్మహత్యలు, అక్రమంగా దొంగ బంగారం కేసులను నివారించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర స్వర్ణకార సంఘం ఇచ్చిన పిలుపు తో శనివారం రోజున సంఘం కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి మండల తహసిల్దార్ కార్యాలయం చేరుకొని డిప్యూటీ తాసిల్దార్ శంషొద్దీన్ కు సంఘం తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎడాపెడా రెడీమేడ్ జూపల్లి షాపులు విపరీతంగా పెరగడంతో కులవృత్తిని నమ్ముకున్న స్వర్ణకారులకు పని లేకపోవడంతో ఈ పని చేయలేక ఆర్థికంగా కృంగిపోయి కుటుంబంతో సహా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ ఆత్మహత్యలను నివారించి వారికి రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు రుణాల ద్వారా ప్రతి కుటుంబానికి 5 లక్షల చొప్పున ఆర్థిక చేయూత అందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాగిఫని సతీష్ చారి, అధ్యక్షుడు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెరికేటి నాగరాజు చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్ల ప్రవీణ్ చారి, కోశాధికారి కమ్మదనం సంతోష్ చారి, సభ్యులు ఉదయ్ చారి, కేశవాచారి, బ్రహ్మాచారి, శ్రీనివాస చారి, నగేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## తెరాసలోకి కొనసాగుతున్న వలసల పర్వం



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసనసభ సభ్యులు డా. గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అభివృద్ధిని చూసి దళిత బహుజన మైనారిటీ వర్గాలపైన ఆయన అంకితభావం చూసి తెరాస పార్టీలో చేరాను అని గుగ్గిళ్ల భరత్ అన్నారు, అడ్డగుడూర్ మండల పార్టీ పెద్దలతో పాటు నేను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని అన్నారు. ఈకార్యక్రమంలో యాదాద్రి జిల్లా తెరాస అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, యాదాద్రి జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి, అడ్డగూడూరు మండల తెరాస అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పిటిసి శ్రీరాములు జ్యోతి అయోధ్య, పిఏఎస్ఎస్ చైర్మన్ పొన్నాల వెంకేటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, తెరాస పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, బొడ్డుగూడెం గ్రామ సర్పంచి వెంపల్ల రంజిత నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ చుక్క బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు కిష్టయ్య వివిధ గ్రామాల సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## MBBS సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీ MBBS సీటు సాధించిన చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన శివర్ల రాజు ను దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజు ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్,తెరాస నాయకులు వాడిత్య బాలు,ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తంరెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,సిమర్ల శ్రీను యాదవ్ (కృష్ణ),తిరుమణి పాపయ్య,కాయితి బచ్చిరెడ్డి,గంటెల ఆంజనేయులు,శివర్ల పర్వతాలు,వీరమల్ల జగదీష్, కొన్రెడ్డి సోమలింగం,సందె శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు

## హయత్ నగర్ లో రేవ్ పార్టీ భగ్నం

**ఎల్బీనగర్ :**హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని పసుమాములలో రేవ్ పార్టీ లాంటి పార్టీని పోలీసులు భగ్నం చేశారు. సుమారు 29 మంది యువకులు, 4అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వీరంతా CBIT, MGIT కాలేజ్ విద్యార్థులుగా సమాచారం. పోలీస్ సోదాల్లో భారీగా గంజాయి లభ్యమైనట్లు తెలుస్తోంది. 11 కార్లు, ఒక బైక్, 28 మొబైల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సుభాష్ అనే యువకుడి బర్త్ డే సందర్భంగా పార్టీ ఇచ్చినట్లు సమాచారం.

– మణికంఠ అనే యువకుడు స్టేషన్ లో హల్చల్

హయత్ నగర్ లో నమోదైన బర్త్ డే పార్టీ గంజాయి కలకలం కేస్ లో పోలీసుల అదుపులో ఉన్న విద్యార్థుల తరుపు వచ్చిన కుంట్లూరుకు చెందిన మణికంఠ అనే యువకుడు స్టేషన్ లో హల్చల్ క్రైమ్ ఇన్స్పెక్టర్ పై చేయి చేసుకుని నెట్టేసిన యువకుడు.మీడియా కవరేజ్ చేస్తుండగా వారిపై కూడా బూతులు తిడుతూ అసభ్యంగా దూషించిన యువకుడు.మనికంఠ ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.మణికంఠ పై పిర్యాదు చేసిన క్రైమ్ ఇన్స్పెక్టర్, మీడియా ప్రతినిదులు.

## శ్రీకాంతాచారి త్యాగాన్ని యాది మరిచిన నెక్కొండ ఉద్యమ కారులు

- విలేకరుల సమక్షంలో ఉద్యమ కెరటానికి కొవ్వొత్తులతో ఘన నివాళులు...



నరనరాన తెలంగాణం.. ఈ దేహం తెలంగాణ తల్లికి అంకితమంటూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనకై తృణప్రాయంగా తన ప్రాణాలను అర్పించిన అమరు వీరుడు.. కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి నేడు. 13 ఏళ్ల క్రితం ఆయన చేసిన ఆత్మార్పణ దృశ్యాలు నేటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో జై తెలంగాణ నినాదాన్ని రగిలిస్తూనే ఉంటాయి. తెలంగాణ మలిదశ ఉద్యమ కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకొని నివాళులు అర్పించాల్సింది పోయి నిద్రమత్తులో ఉన్న నెక్కొండ ఉద్యమకారులకు ఇది సరికాదని మండల ప్రజలు వాపోతున్నారు.

నెక్కొండ మండలం ఈ ఉద్యమ కెరటాన్ని మరిచింది.... ఇతనికి నివాళులర్పిస్తారని సాయంత్రం వరకు ఎదురుచూసిన పత్రిక సోదరులు వారే ఉద్యమ నేతకు నివాళులర్పించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించి అతని కి గుర్తుగా గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య పత్రికా విలేకరులు దేసు లక్ష్మణ్, ఈదునూరి మహేష్, సంగని మధు, అల్వాల సైదులు, కొమ్ము కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆహ్వానం



**టేకులపల్లి :**మండల కేంద్రం,ఏ కాలనీతండ గ్రామం, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీఎస్ టీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గారి స్వగృహంలో లాల్యతండ( మద్దునపల్లి ) గ్రామం,కామేపల్లి మండల అయ్యప్ప స్వాములు కలిసి సాయంత్రం 6 .30 గంటలకు నిర్వహించే మహా పడిపూజ మరియు హెూమ గుండానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం,రాజా మరియు అయ్యప్పలు హాతిరాం,రామారావు,మధు,రాందాస్,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించినటీ ఎమ్మెల్యే గాదరి కిశోర్



**అడ్డగూడూర్ మండల :**అడ్డగుడూర్ మండల పరిధిలో ఆజింపేట గ్రామ సర్పంచ్ బొమ్మగాని ప్రవళిక మల్లేష్ గౌడ్ తండ్రి బొమ్మగాని వెంకటయ్య ఇటీవలె మరణించారు. వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎంపీటీసీ బట్ట చిన్న వెంకటయ్య సోదరుడు బట్ట రాంమల్లు ఇటివల మరణించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ సైదులు ఇటీవలే మరణించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ పరామర్శించి, తదనంతరం గ్రామ యూత్ ప్రధానకార్యదర్శి కన్నెబొయిన సతీష్ ఇటివల మరణించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా తెరాస పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్యా, సింగిల్విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడీ ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు కోఆర్డినేటర్ మేఘ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, అడ్డగుడూర్ మండల పార్టీ యువజన అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబొయిన ఎలెందర్, వివిధ గ్రామ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, తెరాస నాయకులు అంజయ్య, వెంకన్న, సత్యనారాయణ, సాగర్, పరుశరములు, సైదులు, లింగయ్య గౌడ్, యువజన నాయకులు అరవింద్, నరేశ్, లింగాల మధుగౌడ్, అవినాష్, నరేంధర్, మహేష్, తెరాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక సందాని సంస్మరణ సభ

- జననేత సంధాని లేకపోవడం బాధాకరం.
- సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళు లర్పించిన పలువురు నాయకులు.




**ఇల్లందు:**గుండాల ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి యస్.కె సంధాని సంతాప సభను ఇల్లందులోని స్థానిక ముషఫిర్ ఖానాలో తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రాంచందరావు, రాష్ట్ర పార్టీ నాయకులు పారుపల్లి సురేష్, ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ సంధాని ప్రజా నేతఅని తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడ్డ ఆదర్శమైన వ్యక్తి అని, తన జీవితంలో ఎంతో ఆటుపాట్లను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన ఒకగొప్ప నాయకుడుని గుండాల ప్రాంతం కోల్పోయిందని వారు తెలియజేశారు. సందానిని తెలుగుదేశంపార్టీనే కాదు గుండాలప్రాంత ప్రజలు మరియుఇల్లందు ప్రాంత ప్రజలు కూడా ఒక గొప్ప,మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని కోల్పోవడం జరిగిందని వారు తెలిపారు.ఆనాడు తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్ లో మంత్రుల తోటి అధికారులతోటి మాట్లాడకుండా ప్రాంతానికి రోడ్డు తీసుకురావడంలో ప్రథమ భూమిక పోషించారని గుర్తు చేసుకున్నారు. గుండాలలాంటి ఏజెన్సీ ప్రాంతంలో ముఖ్యమంత్రిని తీసుకొచ్చిన ఘనత సంధానికె దక్కుతుందని, ఆనాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని గుండాల ప్రాంతాన్ని తీసుకొచ్చి ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని వారు తెలియజేశారు.పార్లమెంట్ ఉపాధ్యక్షులైన

ముద్రగడ వంశీ మాట్లాడుతూ సంధాని తనకు చాలా విషయలో అండగా నిలిచారనిఅలాంటి వ్యక్తి లేకపోవడం పార్టీతో పాటు వ్యక్తిగతంగా తనకు ఎంతో బాధ కలిగించిందని తెలియజేస్తూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ అజామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, మహబూబాబాద్ టిడిపి ఇన్చార్జ్ భూక్యా సునీత మంగీలాల్,టీడీపీ పట్టణ కార్యదర్శి పాలమూల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నుండి సుదర్శన్ కోరి, సిపిఐ నుండి కె. సారయ్య, సిపిఎం యాకయ్య నబీ, ND నుండి తుపాకుల నాగేశ్వరావు, ప్రజాపందా నుండి రేసు బోస్, ND నుండి మోకాళ్ళ రమేష్, అయ్యోరి నాగరాజు, హైమద్, TNSF నుండి రత్నాకర్ గోపాలకృష్ణ, నవీన్, వినీత్, రాజేష్, రాకేష్, సంధాని మిత్రులు కారు నర్సన్న, గ్సో, మస్తాన్, సల్మాన్ రాజ్ యాదన్న, యాకుబ్ శవాలి, సారంఘాఫణి,తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్




**వరంగల్:**ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ అన్నారు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, దివ్యాంగుల సాధికారత కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు పథకాల అమలుకు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు, కనీస అవసరాలు తీర్చుకోవడానికి సరిపోని దివ్యాంగుల పెన్షన్ 3116 లకు పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని, వారికి కావలసిన ఉపకరణాలు అందించి వారి ఉన్నతికి తోడ్పాటునందిస్తుందని అన్నారు.

వాస్తవానికి అవయవ, బుద్ధి మాంద్యత లోపంతో ఉన్నవారు దివ్యాంగులు కారని, వారిపై సానుభూతి సహానుభూతి లేని వారు అసలైన దివ్యాంగులని, వారికి అవకాశం కల్పిస్తే తామేంటో నిరూపించే సత్తా వారికి ఉన్నదని, అయితే వారికి అండగా ప్రభుత్వం ఉన్నదని, ధృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ

దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెలా నాలుగవ శనివారం రోజున కలెక్టరేట్ లో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలు సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారం చూపుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని,

గతంలో వారికి సంబంధించిన బ్యాక్ లాగ్ పోస్ట్ ల భర్తీ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ సాంకేతిక కారణాల వలన భర్తీ చేయలేకపోయామని సంబంధిత శాఖ సంచాలకులు ఇట్టి విషయంలో త్వరలో చర్యలు తీసుకోనున్నారని అన్నారు.

జిల్లాలో అంధుల కోసం ప్రత్యేక వసతి గృహం ఏర్పాటుకు,మరియు దివ్యాంగుల కోసం ఒక ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్ కోసం చర్యలు తీసుకుంటామని, దివ్యాంగుల సదరం సర్టిఫికేట్ జారీ లో అసలు నకిలీ తేడాలు లేకుండా సంఘం పరిశీలించి అర్హులైన వారికి సంబంధిత పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 6 న జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించబోయే సదరం క్యాంపు ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జీ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ కే అనితా రెడ్డి, డీఎంఅండ్హెచ్వో డాక్టర్ బి సాంబశివరావు,మెప్మా పీడీ భద్రు,అడిషనల్ డీ ఆర్డీవో రావు, ఏవో శ్రీనివాస రావు, సిడిపివో లు కే శిరీష,భాగ్యలక్ష్మి, స్వరూప, డీసిపివో పి సంతోష్ కుమార్, మెప్మా డీఎంసి రజిత రాణి, అనిల్ కుమార్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రేవంత్, డీవి ఆక్ట్ కౌన్సిలర్ పావని, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు నల్లెల రాజయ్య, ధనుంజయ్,నర్సమ్మ, రాజేశ్వర రావు,భరత్, ఎఫ్ఆర్వో రవి క్రిష్ణ ఐసిడిఎస్ సూపర్వైజర్స్, బాలల పరిరక్షణ విభాగం అధికారులు, సఖి వన్ స్టాఫ్ సెంటర్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు...

# 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్ రావు.






కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మాత శిశు సంక్షేమ శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నూతనంగా 10 కోట్ల 70 లక్షల రూపాయల విలువతో నిర్మిస్తున్న 30 పడగల ఆసుపత్రి భవనాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్స్ కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే, జడ్పీ చైర్ పర్సన్ దఫేదార్ శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు కామెంట్లు:-**

- మారుమూల ప్రాంతమైన పిట్లం మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు హనుమంత్ షిండే కోరిక మేరకు 10 కోట్ల 70 లక్షల రూపాయలతో అన్ని వసతులతో కూడిన ఆస్పత్రి భవన నిర్మాణాన్ని చేపట్టాము.
- రానున్న ఆరు, ఏడు నెలలలో ఈ ఆస్పత్రి భవన నిర్మాణం పూర్తి చేసి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిస్తాము.
- గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ కొరకు ఐరన్ మరియు న్యూట్రిషన్స్ తో కూడిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ను త్వరలో అందిస్తాము.
- ఆ కార్యక్రమాన్ని కూడా ఈ నెలలోనే పిట్లంలోనే ప్రారంభించి 9 జిల్లాలలో అమలు చేస్తాము.
- కెసిఆర్ కిట్ తో పాటు 12 వేల రూపాయలు అందించి ఉచితంగా ప్రసవం చేసి తల్లి,బిడ్డలను క్షేమంగా ఇంటికి వాహనంలో చేర్చే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో తప్ప మరి ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో లక్ష మందికి 99 గా ఉన్న ప్రసవ సమయంలో తల్లి మరణాలు మెరుగైన వైద్య సేవలతో ప్రస్తుతం 43 కి తగ్గించగలిగాము.
- కానీ దేశవ్యాప్తంగా మధ్యప్రదేశ్లో 173, ఉత్తరప్రదేశ్లో 167 మరణాలతో వైద్య సేవలో వెనకబడి ఉన్నాయి.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 3 డయాలసిస్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 102 ఏర్పాటు చేశాము. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాము.
- ఇకనుండి కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ కోసం హైదరాబాదులోని ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు వెళ్లవలసిన అవసరం లేదు.
- తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా ప్రస్తుతం 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నాము.
- జిల్లాలో వైద్య విద్య సేవలు అందించేందుకు ఈ సంవత్సరం కామారెడ్డిలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసుకోబోతున్నాము.
- ఎమ్మెల్యే హనుమంత్ షిండే కోరిక మేరకు నారాయణఖేడ్ నుండి పిట్లం వరకు పంచాయతీ రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాము.
- రైతు సంక్షేమం, పేదల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చింది.
- ప్రతినెల 47 లక్షల ఆసరా పింఛన్లను ఒక్కొక్కరికి 2016 రూపాయల చొప్పున అందిస్తున్నాము.
- పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలో 1000, కర్ణాటకలో600 రూపాయల పింఛను మాత్రమే అందిస్తున్నారు.
- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తును అందిస్తున్నాము.
- మహారాష్ట్ర 8 గంటలు, కర్ణాటకలో రైతులకు 9 గంటలు మాత్రమే కోతలు పెడుతూ విద్యుత్ అందిస్తున్నారు. దానికి బిల్లులను కూడా రైతుల నుండి వసూలు చేస్తున్నారు.
- రాష్ట్రంలోని వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడితే సంవత్సరానికి 6000 కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలు 30 వేల కోట్లు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. కానీ మీటర్లు పెట్టి రైతుల నుండి బిల్లును వసూలు చేయరాదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నా బొందిలో ప్రాణం ఉండగా రైతు మోటార్లకు మీటర్లు పెట్టనని కేంద్రం ఇచ్చే డబ్బులను వదులుకున్నారు.
- ఎఫ్ఆర్ బిఎం కింద కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే 15 వేల కోట్ల రూపాయలు కూడా ఇవ్వలేదు.
- రాష్ట్రంలో పండించిన వరి ధాన్యాన్ని కూడా కేంద్రం కొనుగోలు చేయలేదు.
- ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు అయినా పోయిన ఏసంగీకాలంలో ఒక గింజ కూడా మిగలకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేశాము. ఈ వానకాలం పంటను కూడా కొనుగోలు చేస్తు వారం రోజుల లోపల రైతుల ఖాతాలో డబ్బులను జమ చేస్తున్నాము.
- జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే కోరిక మేరకు ప్రభుత్వానికి నష్టం కలిగిన కూడా జొన్నలను కూడా కొనుగోలు చేస్తున్నాము
- రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, ఆసరా పెన్షన్లు ఎప్పటికప్పుడు అందిస్తున్నాము.
- కేంద్రం 16 కోట్ల ఉద్యోగాలను ఇస్తామన్నది కానీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తీసివేస్తుంది.
- కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఒక 1 లక్ష 50 వేల ఉద్యోగాలను భక్తి చేసింది మరో 50 వేల ఉద్యోగాల భక్త ప్రక్రియ నడుస్తుంది.
- ఈ మధ్యనే 9 వేల జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినాము.
- రాష్ట్ర ప్రభుత్వ పథకమైన రైతుబంధును- పీఎం కిసాన్ సన్మానం యోజన, మిషన్ భగీరథ పథకాన్ని- హార్ ఘర్ కా జల్, మిషన్ కాకతీయ- అమృత్ సరోవర్, 108, పశువులకు వైద్య సేవలు అందించే 1962 పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు.

# న్యాయాన్ని ధర్మాన్ని లోబడి చట్టబద్ధంగా సామన్య ప్రజలకు సేవ చేసా

## నూతన వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్




**వరంగల్ :**న్యాయాన్ని ధర్మాన్ని లోబడి చట్టబద్ధంగా సామన్య ప్రజలకు సేవ చేస్తా అన్నారు.నూతన వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ సమాన్య ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో వుండటమే ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా నియమించబడిన ఏ.వి రంగనాథ్ శనివారం బాధ్యత లు స్వీకరించారు. మధ్యాహ్నం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనరు సాయు ధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. బదిలీపై వెళ్ళు డా.తరు ణ్ జోషి ముందుగా నూతన కమిష నర్ కు పుష్పాగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేసారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పోలీస్ కమిషన ర్ ను మర్యాదపూర్వకంగా కలుసు కోని పుష్పాగుచ్చాలుఅభినందనలు తెలిపారు.అనంతరం పోలీస్ కమిష నర్ ఏర్పాటుచేసినమీడియా సమా వేశంలో మాట్లాడుతూ న్యాయాన్ని ధర్మాన్ని లోబడి చట్టబద్ధంగా సామన్య ప్రజలకు సేవ చేస్తా అన్నారు వ రంగల్ నగరం అభివృద్ధి చెందటం లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ భూ సమస్యలు అధికమయ్యాని సంగతి తన దృష్టికి రావడం జరి గింది. ఈ భూ సమస్యలను ఎ.ఎస్.ఓ.పి అనుసరించి పరిష్క రించడం కోసం కృష్టి చేస్తామని. ఈ సమస్యలో అనవసరమైన జోక్యన్ని ఒప్పుకోమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుం టుందని అన్నారు.శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామ ని, రౌడీయిజం చలాయించిన దౌర్జ న్యాలకు పాల్పడిన మరే ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, రాబోవు సంవ త్సరంలో ఎన్నికలు రానున్న వేళ రాజకీయ పార్టీల మధ్య రాజకీయ పోటీ వుంటుంది. ఈ సందర్భంగా సమాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని వ్యక్తిగత దూషణకు పా ల్పడితే అదే వారి వదలమని, ఇది సామన్య ప్రజలను ఎవరైన వ్యక్తి గతంగా చేసుకోని సామాజిక మా ధ్యమాల ద్వారా చేదు ప్రచారం చేసిన వ్యాక్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని, శాంతి భద్రత లకు విఘాతం కలిగించే విధంగా మత, కుల, రాజకీయ విద్వేషాలను రెచ్చగోట్టేవారిని పట్ల కఠినంగా వ్య వహరిస్తామని నూతన పోలీస్ కమి షనర్ తెలియజేసారు.నూతన బా ధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిష నరు కల్సి పుష్పాగుచ్చాలను అంద జేసిన వారిలో భద్రాద్రి కొత్తగూడ ఎస్పీడా.వినీత్ జి, డిసిపిలు వెంకట లక్ష్మి, అశోక్ కుమార్, సీతారాం అద నపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్ పు ష్పారెడ్డి, సంజీవ్, సురేష్ కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు ఆర్.ఐలు ఎస్. ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం పోరాట ఫలితం వల్లనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది

- తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబు



కేంద్రంలోని శనివారం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటమే ఫలితముగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంక్ బండి పై పెడుతున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు 367 సంవత్సరం క్రితమే అరాచకం చేసేవాళ్లను అరికట్టానికి కులమతా బేధం లేకుండా 12 మందితో తయారై 12,000 వేల మంది సైన్యం తయారుచేసి ఆరాచకలను అంతం చేసి పోరాటం చేసిన వ్యక్తి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలు పెట్టకపోవడం పాఠ్యపుష్కలో చేర్చకపోవడం చాలా బాధాకర విషయం అలాగనే గోల్కొండ కోటపై విగ్రహం ప్రతిష్ట చేయాలని ప్రతి జిల్లా మండల కేంద్రంలోనూ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన పేరు మీద జిల్లాగా ప్రకటన చేయాలని ప్రతి గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న పేరు మీద కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని 2016 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కిలాష్ పురం నుండి బస్సు జైత్రయాత్ర ప్రారంభించినారు అప్పటి శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు మాటూరు బాలరాజ్ గౌడ్ ఎం వి రమణ గారు రాష్ట్రం కమిటీ నాయకులు ఏలుగూరు గోవిందు బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని ట్యాంక్ బండిపై విగ్రహం ప్రతిష్ట చేయాలని 18 రోజులు అన్ని జిల్లా కేంద్రాలలో బస్సు జైత్ర యాత్ర పర్యటన చేసినారు ఆనాడు నుండి ఈనాడు వరకు కూడా ఈ పోరాటం చేయటం వల్లనే ట్యాంక్ బండి పై విగ్ర ప్రతిష్ట ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొడిసేటి సైదులు అబ్బ గాని కాశయ్య బోడ సైదులు మామిడి వెంకన్న శనగాని రాంబాబు గుండు ఉప్పలయ్య మేకపోతుల రాందాస్ పందిరి సైదులు బోడ పరశురాములు గోపగాని ఎంకన్న శనగాని సైదులు గునుగుంట్ల సైదులు సోషల్ మీడియా మండల కన్వీనర పుట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com